క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అమరావతి: మండల పరిధిలోని లేమల్లె గ్రామం వద్ద 33 కేవీ నూతన లేన్ల ఏర్పాటులో భాగంగా.. శుక్రవారం మండల పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ అశోక్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరపరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

టీడీపీ ఎన్నికల ప్రచారంలో రేషన్ డీలర్



బెల్లంకొండ: తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారంలో మండలంలోని చంద్రాజుపాలెం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ తిరుమళ్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ప్రచార కార్యక్రమంలో టీడీపీ కండువాలు ధరించి చంద్రశేఖర్ ప్రచారం చేస్తున్నారు. తాజాగా క్రోసూరులో చంద్రబాబు పాల్గొన్న సభకు హాజరై, టీడీపీ పాటలకు కార్యకర్తలతో కలసి డ్యాన్స్‌లు చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారు. అతనిపై ఎన్నికల కమిషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

వైఎస్సార్ సీపీలోచేరిక



బెల్లంకొండ: మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో టీడీపీకి చెందిన గుంజా మస్తాన్ రావు, గుంజా వెంకటేష్, మహంకాళీ ఖాదర్‌వలి కుటుంబాల వారు గురువారం వైఎస్సార్ సీపీ చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే శంకరరావు వారికి కండువాలు కప్పి, ఆహ్వానించారు. గుంజా కోటేశ్వరరావు, ఓర్సు వెంకటేశ్వరరావు, అంజి, వేముల దుర్గారావు పాల్గొన్నారు.

16 మంది వలంటీర్ల రాజీనామా

సత్తెనపల్లి: పట్టణంలోని 10వ వార్డుకు చెందిన 16 మంది వలంటీర్లు గురువారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. మున్సిపల్ డీఈ మధుసూదన్‌రావుకు రాజీనామ పత్రాలను అందజేశారు. సీఎం వైఎస్ జగన్ కోసం పనిచేసేందుకు నిర్ణయించు కున్నామని చెప్పారు.

భావితరాల స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే



జ్యోతిరావు పూలే చిత్రపటానికి మంత్రి అంబటి నివాళి



జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే శంకరరావు నివాళి

సత్తెనపల్లి: సమ సమాజ స్థాపనలో భావితరాలకు స్ఫూర్తిప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పూలే జయంతిని పట్టణంలోని తన నివాసంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో, స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు తుమ్మల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాతపాటి అంజిబాబు, పక్కాల సూరిబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, విప్పర్ల కొండలు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని తాలూకా సెంటర్‌లో బీసీ సంఘ నాయకుడు పత్తిపాటి హరేకృష్ణ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాల వేసి, నివాళులర్పించారు.

అచ్చంపేట: అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతీరావు పూలే అని ఎమ్మెల్యే నంబూరు శరకరరావు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మేమంతా సిద్ధం బస్సు యాత్రను జయప్రదం చేద్దాం

మాదల(ముప్పాళ్ళ): సీఎం వైఎస్ జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. మండలంలోని మాదల, ఇరుకుపాలెం, తొండపి గ్రామాల్లోని వైఎస్సార్ సీపీ ముఖ్య నేతలతో గురువారం ఆయన సమావేశమయ్యారు. ఈ నెల 12న ఉదయం 9 గంటలకు దూళిపాళ్ళ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుందని, పట్టణం గుండా నందిగామ అడ్డరోడ్డు మీదుగా గుంటూరు వైపు సాగుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు హాజరుకావాలన్నారు. ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేయాలని దిశానిర్దేశం చేశారు. గుంటూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, సత్తెనపల్లి మార్కెట్‌యార్డు చైర్మన్ పెండెం బాబురావు, నాయకులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ ముఖ్య నేతలతో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

రోడ్ షోను జయప్రదం చేయండి

సత్తెనపల్లి: పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం పూర్వ వలంటీర్లతో జరిగిన సమావేశం జరిగింది. రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 12న సత్తెనపల్లి పట్టణంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర జరుగుతుందని, ఈ రోడ్ షోను విజయవంతమయ్యేందుకు కృషి చేయాలని కోరారు.

ఎమ్మెల్యే సతీమణి ఎన్నికల ప్రచారం

అచ్చంపేట: మండలంలోని వేల్పూరు ముస్లిం వీధి, ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో గురువారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి నంబూరు వసంతకుమారి ఇంటింటికి తిరిగి వైఎస్సార్ సీపీ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. పెదకూరపాడు ఎమ్మెల్యేగా నంబూరు శంకరరావును, నరసరావుపేట ఎంపీగా పి.అనిల్ కుమార్ యాదవ్‌ను వైఎస్సార్ సీపీ ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి, గెలిపించాలని అభ్యర్థించారు. ఆమె వెంట కోడలు శ్రీవల్లి, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు గ్రంధి నాగలక్ష్మి, రామకోటమ్మ, శిఖా తిమోతి, సాంబ, గోపీకృష్ణ, నాగేశ్వారరావు, కుమారస్వామి, నల్లపాటి సూర్యనారాయణ, వెంకట్రావు, గుంజి వెంకట్రావు తదితరులున్నారు.



సంక్షేమ కరపత్రం అందజేస్తున్న వసంతకుమారి

ఈద్ సంబరం..అంబరం



సత్తెనపల్లిలో ముస్లిం సోదరులతో కలిసి మంత్రి అంబటి ప్రార్థనలు



రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శంకరరావు

రాజుపాలెం: పవిత్ర రంజాన్ పండగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల్లో ప్రత్యేక నమాజ్ పఠించారు. ఇస్లాం శాంతి సామరస్యతకు, పరమత సహనానికి ప్రతీకని మత పెద్దలు సందేశమిచ్చారు. పేదలకు దానధర్మాలు చేశారు. ఒకరినొకరు ఆలింగ్ చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని రెడ్డిగూడెం, గణపవరం, ఇనిమెట్ల, మొక్కపాడు, అనుపాలెం, కొండమోడు గ్రామాల్లోని ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

పెదకూరపాడు: పెదకూరపాడులో ముస్లిం సోదరులు గ్రామంలో భారీ ర్యాలీగా ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. లగడపాడు, పెదకూరపాడు, పాటిబండ్ల, పాడపాడు , చిన్నమక్కెన, కన్నెగండ్ల, తమ్మవరం, పరస గ్రామాల్లో రంజాన్ వేడకులు ఘనంగా నిర్వహించారు. మత పెద్దలు అల్లా సందేశమిచ్చారు.

సత్తెనపల్లి: సత్తెనపల్లి మండలంలోని కొమెరపూడి, నందిగామతో పాటు పలు గ్రామాల్లో రంజాన్ సందర్భంగా సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. మాచర్ల రోడ్డులోని ఈద్గాలో ముఫ్తీ అసీఫ్ నమాజ్, దువా చేయించారు. రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

క్రోసూరు: మండలంలోని అనంతవరం, దొడ్లేరు, అవులవారిపాలెం, హసనాబాద్, గుడిపాడు, నాగవరం, 88 త్యాళ్లూరు, గుడిపాడు, పీసపాడు, బయ్యవరం, ఊటుకూరు గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పండుగ నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లోని ఈద్గా మైదానాలు, మసీదుల్లో ప్రత్యేక నమాజులు ఆచరించారు. క్రోసూరులోని ఈద్గాలో రంజాన్ ప్రత్యేక నమాజు చేశారు.

బెల్లంకొండ: మండలంలోని బెల్లంకొండ, పాపాయపాలెం, నందిరాజుపాలెం, న్యూచిట్యాల గ్రామాల్లో ముస్లింలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. బెల్లంకొండలోని ఈద్గాలో మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

నకరికల్లు: స్థానిక కొండపై ఉన్న ఈద్గా, గుండ్లపల్లి, చల్లగుండ్ల, అడ్డరోడ్డు, చీమలమర్రి, చాగల్లు, చేజర్ల, కుంకలగుంట గ్రామాల్లోని ముస్లింలు ఈద్ నమాజులో పాల్గొన్నారు. ఈద్ నమాజును పఠింపజేసిన మౌలానా, హాఫిజ్‌లను ఘనంగా సన్మానించారు. అనంతరం దానధర్మాలు చేసి, ప్రత్యేక వంటకాలతో రంజాన్‌ను జరుపుకున్నారు.

క్రోసూరు: ముస్లిం సోదరులకు ఎప్పుడూ తన మనసుకు దగ్గరగా ఉన్నారని పెదకూరపాడు శాసనసభ్యుడు నంబూరు శంకరరావు అన్నారు. గురువారం రంజాన్ సందర్భంగా క్రోసూరులో ముస్లిం సోదరులతో కలిసి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సెల్ఫీలు దిగి సంతోషం వ్యక్తపరిచారు.



పెదకూరపాడులో ర్యాలీగా ఈద్గాకు ముస్లింలు



బెల్లంకొండ ఈద్గాలో నమాజు..

సర్వమానవాళికి ఖురాన్ మార్గదర్శకం

అమరావతి: రంజాన్ సందర్భంగా గురువారం ముస్లింలు స్థానిక బృందావన్ హోటల్ సెంటరు మసీదు నుంచి బస్టాండు సెంటరులోని ఈద్గా వద్దకు ప్రదర్శనగా వెళ్లారు. మత గురువు మౌలానా వలిఉల్లా ఆధ్వర్యంలో రంజాన్ పర్వదిన ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ నెల ఖురాన్ అవతరించిన పవిత్ర మాసం కావడంతో.. ఈ నెలలో ఉపవాసాలు ఉంటే భక్తుల కోర్కెలను అల్లాహ్ తీరుస్తాడని మౌలానా వలిఉల్లా సందేశమిచ్చారు. ఉపవాస దీక్షలు చేయడం వల్ల పుణ్యంతో పాటు ఆరోగ్యం కూడా చేకూరుతుందన్నారు. సర్వమానవాళికి ఖురాన్ మార్గదర్శకమని, సత్యాసత్యాలను వేరు చేసే సునిశితమైన అంశాలు ఈ గ్రంథంలో ఉన్నాయని వివరించారు. రంజాన్ నెలలో ముస్లింలు రోజూ ఖురాన్ గ్రంథం పఠనం చేయడం వల్ల దైవభావం అనే మహత్తర సుగుణం పెంపొందుతుందన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలను తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు హిందువులు కూడా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పలు చోట్ల ముస్లింలు దానధర్మాలు నిర్వహించి, శక్తి కొలది విందు వినోదాలతో రంజాన్ పండగను ఘనంగా జరుపుకున్నారు.



నందిగామలో దగ్ధమైన జామతోట

జామ తోట దగ్ధం

సత్తెనపల్లి: ప్రమాదవశాత్తు జామ తోట దగ్ధమైన ఘటన సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామంలో గురువారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. పంట వ్యర్థాల దహనం చేస్తుండగా.. ప్రమాదవశాత్తు కౌలు రైతు సిద్దు సాగర్‌కు చెందిన 1.75 ఎకరాల జామ తోటలో మంటలు వ్యాపించాయి. సుమారు రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు చెప్పారు.

పోలీసుల ఫ్లాగ్ మార్చ్

వెల్దుర్తి: మండలంలోని బోదిలవీడు, కొత్తపుల్లారెడ్డిగూడెంలో గురువారం మాచర్ల రూరల్ సీఐ సురేష్ ఆధ్వర్యంలో సీఐఎస్ఎఫ్ బలగాలు, పోలీసు సిబ్బందితో కవాతు నిర్వహించారు. బోదిలవీడు, కొత్తపుల్లారెడ్డిగూడెం గ్రామాలలోని వీధుల్లో కవాతు నిర్వహిస్తున్నామని సీఐ సురేష్ తెలిపారు. కార్యక్రమంలో వెల్దుర్తి ఎస్ఐ శ్రీహరి, రూరల్ ఎస్ఐ రాజశేఖర్, నాగార్జున సాగర్ ఎస్ఐ కొండారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.